
మహాముత్తారం : యామన్‌పల్లి నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న గులాబీ శ్రేణులు


కాటారం : సీఎం సభా స్థలి వద్ద బీఆర్ఎస్ మండల నాయకులు

# సీఎం కేసీఆర్ సభకు తరలిన గులాబీ శ్రేణులు

- భారీ సంఖ్యలో సభకు హాజరు
- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు, మహిళలు

కాటారం, నవంబర్ 7 : మంథనిలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు తరలివెళ్లారు. భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి పిలుపు మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు జక్కు రాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో మంథనికి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం : మండల వ్యాప్తంగా మంథనిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు గులాబీ శ్రేణులు మంగళవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఊరూరా వేలాది మంది వాహనాల్లో వెళ్లారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్ : సీఎం ప్రజాశీర్వాద సభకు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.


మహదేవపూర్ : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

**మల్హర్‌లో..**

మల్హర్ : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సభకు 4వేల మంది బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. రాఘవరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా సభకు హాజరయ్యారు.

## తల్లిదండ్రులు బైక్ కొనివ్వలేదని..

**యువకుడి ఆత్మహత్య**


గట్టి నితిన్ (ఫైల్)

వాజేడు, నవంబర్ 7 : బైక్ కొనివ్వలేదని మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మంగళవారం మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన గట్టి నితిన్ (19) తనకు ఖరీదైన బైక్ కొనివ్వాలని తల్లిదండ్రులను కోరాడు. వారు నిరాకరించడంతో తొమ్మిది రోజుల క్రితం పురుగులమందు తాగాడు. కుటుంబ సభ్యులు స్థానికంగా చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. తల్లిదండ్రులు రోదనలు పలువురిని కంటతడి పెట్టించింది.


పత్తి లోడ్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

చిట్యాల, నవంబర్ 7 : సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని శాంతినగర్ సమీపంలోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన పత్తి క్వింటాల్‌కు రూ.7,020 మద్దతు ధర పొందవచ్చన్నారు. పత్తిలో తేమ శాతం 12 కంటే తక్కువగా ఉండేలా చూసుకుని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలన్నారు. ప్రతి రైతు తమ బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం కలిగి ఉండాలన్నారు. నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని, నాణ్యమైన ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీఐ, మార్కెటింగ్ అధికారులు, మిల్లు యాజమాన్యం పాల్గొన్నారు.

## మరిపెడలో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్


మరిపెడ, నవంబర్ 7: మున్సిపల్ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం ఒకరు నామినేషన్ వేశారు. డోర్నకల్ మండలం గొల్లచర్ల శివారు లచ్చతండాకు చెందిన భూక్యా నరేశ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు.

## సరిహద్దు వివాదంపై సమావేశం

మంగపేట, నవంబర్ 7: మండల కేంద్ర సమీపంలోని 107, 108, 125/1 సర్వే నంబర్ల భూమి సరిహద్దు వివాదంపై జాయింట్ సర్వే నిర్వహించేందుకు మంగళవారం తహసీల్దార్ వీరస్వామి ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, అటవీ శాఖలు జాయింట్ సర్వే చేయడానికి అవసరమైన పలు రికార్డులను అధికారులు పరిశీలించారు. సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ దేవరాజు, డీఐ రాజనర్సయ్య, నాగరాజు, ఎఫ్ఆర్వో షకీల్ పాషా, డిప్యూటీ రేంజ్ అధికారి కోటి, ఆర్ఐ కుమారస్వామి, మండల సర్వేయర్ సఫియా తదితరులు పాల్గొన్నారు.

## ఒకరికి ఏడాది జైలు

నెల్లికుదురు/దంతాలపల్లి, నవంబర్ 7 : దొంగతనం కేసులో నిందితుడికి తొర్రూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏడాది జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధించినట్లు నెల్లికుదురు ఎస్సై కే క్రాంతి కిరణ్ తెలిపారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన రుద్రారపు సమ్మయ్య ఇంట్లో దొంగతనానికి పాల్పడిన సూర్యాపేట జిల్లా మోతె గ్రామానికి దోసపాటి వంశీకి మంగళవారం శిక్ష ఖరారు చేసినట్లు వెల్లడించారు.


మాట్లాడుతున్న జీసీసీ నాయకులు

## ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

వెంకటాపురం (నూగూరు) నవంబర్ 7 : ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని జీసీసీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. మంగళవారం మండలంలోని దాన్వాయిపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటకృష్ణ, ప్రతాప్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సరిహద్దులో వాహనాల తనిఖీ

వాజేడు, నవంబర్ 7 : ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం మొదటి విడత 20 స్థానాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలోని పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన లోటపిటగండి బీరమయ్య వద్ద జాతీయ రహదారిపై మంగళవారం పేరూరు ఎస్సై గోర్ల రమేశ్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. అలాగే జగన్నాథపురం వై జంక్షన్ వద్ద వాజేడు ఎస్సై చావ్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు సోదా చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. అనుమతి పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.


వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై గోర్ల రమేశ్

## నగదు పట్టివేత

కురవి(సీరోలు), నవంబర్ 7: వాహనాల తనిఖీలో మంగళవారం ఒకరి నుంచి రూ. లక్షా44 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమాదేవి తెలిపారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామానికి చెందిన గోవిందరాజు వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్ : మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద పోలీసులు మంగళవారం నగదు స్వాధీనం చేసుకున్నారు. కామేపల్లి మండలం బంజర గ్రామానికి చెందిన భద్రు మహబూబాబాద్ బొలెరో వాహనంలో రూ.1, 65,000 నగదు పట్టుబడ్డాయి. భద్రు వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు చెక్ పోస్టు సిబ్బంది తెలిపారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట : మండల కేంద్రంలో ఓవ్యక్తి బైక్‌పై రూ.3.లక్షల 50 వేలు తీసుకువెళ్తుండగా మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. వాహనాల తనిఖీలో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి : మండల కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ద్విచక్రవాహనంలో తీసుకెళ్తున్న రూ. లక్షా 79వేల నగదును పట్టుకున్నట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రత్యేక బృందం వారు వాహనంలో తరలిస్తున్న రూ. 4లక్షల 86వేల నగదును పట్టుకున్నట్లు తెలిపారు. ఆధారాలు లేకుండా ఉన్న నగదు మొత్తం రూ. 6లక్షల 65వేల పట్టుకున్నట్లు వెల్లడించారు.


దంతాలపల్లి చెక్ పోస్టు వద్ద నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు ←

## బాధితులకు పరామర్శ

మంగపేట, నవంబర్ 7 : మండలంలోని బోరునర్సాపురంలో అనారోగ్యంతో మృతి చెందిన మన్నెం నాగేశ్వర్‌రావు, సామ జ్యోతి కుటుంబాలను మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి తుమ్మ మల్లారెడ్డి, జిల్లా నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ నర్రా శ్రీధర్, ఎర్రంశెట్టి రామకృష్ణ, ఇంతియాజ్ ఖుట్టో, మూగల రమేశ్, తాడ్వాయి రాజోత్తం రెడ్డి, కోడం బాబు, దుర్గం ఏకాంతం, బిల్లాటి భాస్కర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

గోవిందరావుపేట, నవంబర్ 7 : మండల కేంద్రంలో గందుల సాంబశివరావు ఇటీవల మృతి చెందాడు. 1991-92లో అతడితో చదువుకున్న పదో తరగతి మిత్రులు ఆయన కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అతడి భార్య యశోదకు రూ.37,500ను ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎస్ లక్ష్మారెడ్డి, పూజారి సాంబశివరావు, బల్లెకారి మధు, రవి, రాజు, శ్రీకాంత్, నాగేందర్, రావు, సత్యనారాయణ, రామస్వామి పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన వంగర సారంగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి ములుగు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు ఏర్ల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు రూ. 2 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెట్టు సురేశ్, పల్లపేణి రఘు, ఎం రాజశేఖర్, వంగర రాకేశ్, ఇండ్ల నరేశ్, పాండు రమణాకర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**తహసీల్దార్ రాజు**

నెల్లికుదురు, నవంబర్ 7 : మద్యం విక్రయిస్తే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రాజు హెచ్చరించారు. మండలంలోని రావిరాల, రామన్నగూడెం, కాచికల్ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్న 22 మందిని మంగళవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యంను విక్రయిస్తే జరిమానా చెల్లించడంతో పాటు జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు.